
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించిన జడ్పీ సీఈవో



**ఉదయగిరి,ఏప్రిల్1,ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరిలోని ఎం పీడీవో కార్యాలయాన్ని జిల్లా జడ్పీ సీఈ వో కన్నమనాయుడు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు మండల స్థాయిలో ఎం పీడీవోల విధివిధా నాలను, వారి కార్యచ రణను పరిశీలించా మని తగిన సూచ నలు,సలహాలు ఇచ్చామని తెలిపారు.ప్రభు త్వం వాలం టీర్ల వ్యవస్థ ద్వారా పంచుతున్న పెన్షన్లను ఈసీ నిబంధనలను లోబడి సచివాలయ పరిదిలో పెన్షన్లు పంపిణీ చేయాలని సూచించామన్నారు.వాలంటీర్ల వద్ద నుండి వారికి కేటాయించిన డివైస్లు,ఫోన్లను ఎంపీడీవో కార్యాలయంలో స్వాదీనం చేసుకున్నామని తెలిపారు. 3వ తేదీ నుండి సచివాలయ పరిధిలో పెన్షన్ల పంపకం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డి.ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

## విజయసాయిరెడ్డి సమావేశానికి తరలి రండి

మర్రిపాడు,ఏప్రిల్1,ప్రభాతవార్త : ఆత్మకూరు పట్టణంలోని శ్రీధర్ గార్డెన్స్ లో మంగళవారం నెల్లూరు పార్లమెంట్ వైసిపి అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి వైసిపి శ్రేణులతో ఆత్మీయ సమావేశం జరుగుతుందని మర్రిపాడు మండల వైసిపి కన్వీనర్ బొర్రా సుబ్బారెడ్డి తెలిపారు.ఈకార్యక్రమానికి మర్రిపాడు మండలం నుండి పెద్ద సంఖ్యలో వైసిపి నాయకులు, శ్రేణులు తరలి రావాలని ఆయన కోరారు. ఉదయం 9గంటల నుండి మోటర్‌బైక్‌ల ర్యాలీతో విజయసాయిరెడ్డి కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. మండలంలోని వైఎస్ఆర్ సేవా విభాగానికి సంబంధించిన గ్రామస్థాయి యువత తమ మోటర్‌సైకిళ్ళతో హాజరై ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఎన్నికల ప్రచారం ప్రారంభించిన వేమిరెడ్డి,ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు,ఏప్రిల్1,ప్రభాతవార్త కందుకూరు నియోజకవర్గంలో ఎన్నికల శంఖారావం పూరించింది.నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు కందుకూరు మండలంలోని పలుకూరు నుంచి ఎన్నికల ప్రచారం సోమవారం ప్రారంభించారు.తెలుగుదేశం,బిజెపి,జనసేన ఉమ్మడి అభ్యర్థులుగా ఎన్నికల బరిలోకి దిగనున్న తమను ఆశీర్వదించాలని అభ్యర్థించారు.రాబోయే ఎన్నికల్లో ఇద్దరినీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఉదయం 10గంటల ప్రాంతంలో సింగరాయకొండ వద్దకు చేరుకున్న వేమిరెడ్డి,ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నియోజకవర్గ పార్టీ అభ్యర్థులు,నాయకులు,కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.అక్కడి నుండి పంటవారిపాలెం మీదుగా నేతలు పలుకూరు చేరుకోగానే వారికి అపూర్వ స్వాగతం లభించింది.పోలేరమ్మ గుడిలో పూజలు నిర్వహించిన అనంతరం అభజమాన నేతలను ఎడ్లబండిపైకి ఎక్కించి గ్రామంలోకి ఊరేగింపుగా తీసుకుని వెళ్లారు.తప్పెట్లు,బ్యాండ్ మేళాలతో నాయకులను స్వాగతిస్తూ,బైక్ ర్యాలీ నిర్వహించారు.ముఖ్యంగా యువకులు పాల్గొని ర్యాలీలో సందడి చేశారు.జై తెలుగుదేశం,జై వేమిరెడ్డి,జై ఇంటూరినాగేశ్వరరావు అంటూ నినాదాలతో హోరెత్తించారు.ఒక వైపు పసుపు జెండాల రెపరెపలు ,మరోవైపు పూలజల్లులతో పలుకూరు మొత్తం పసుపుమయంగా మారింది.బిజెపి,జనసేన,కార్యకర్తలు కూడా రెట్టింపు ఉత్సాహంతో కార్యక్రమంలో కథం తొక్కారు.

**తెలుగుదేశంలో భారీ చేరికలు.....**స్థానిక వీరభద్ర స్వామి ఆలయం వద్ద జరిగిన కార్యక్రమంలో వైసీపీకి చెందిన పలువురు నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున టిడిపిలో చేరారు.పలుకూరు బీసీ కాలనీ, వెంకన్నపాలెం గ్రామానికి చెందిన వారికి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,ఇంటూరి నాగేశ్వరరావు కండువాలు

## జగన్ ప్రభుత్వంలోనే గిరిజనులకు సంక్షేమం:విజయసాయిరెడ్డి



**నెల్లూరురూరల్ ఏప్రిల్ 1,ప్రభాతవార్త,**నాఎస్టీలు అని గర్వంగా చెప్పుకునే నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఎస్టీలను ఆర్థికంగా, సామాజికంగా,రాజకీయంగా అభివృద్ధి చేసి సమాజంలోని అసమానతలు రూపు మాపే అక్ష్యంతో ఆయన పరిపాలన సాగించారని రాజ్య సభ సభ్యులు,నెల్లూరు వైయస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి వి విజయసాయిరెడ్డి అన్నారు.కోవూరులో గిరిజన గ్రామాల ప్రజలతో కోవూరు జాతియ రహదారి సమీపంలో శివలాయం ఎదురుగా ఉన్న మైదాన ప్రాంతంలో నిర్వహించిన సమావేశంలో పార్టీ కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి,రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు,ఎమ్మెల్సీ బల్లా కళ్యాణ్ చక్రవర్తి,పార్టీ జిల్లా అధ్యక్ష పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా విజయ సాయిరెడ్డి మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల ప్రజలకు విద్య,వైద్యం,ఇతర మౌలిక సదుపాయాలు కల్పించి,సంక్షేమ పథకాలు చేయూతనిచ్చి గిరిజనుల్ని గుండెల్లో పెట్టుకున్న వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు.గిరిజన విద్యార్థులకు ఉన్నత విద్య అందించాలనే లక్ష్యంతో విదేశీ విద్య పేరుతో వారికి వెన్నుదన్నుగా నిలిచారని అన్నారు.ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ మరో పదేళ్లు పొడగించి ఇటీవల ఉత్తర్వులు సైతం జారీ చేశారని అన్నారు.మంత్రి వర్గంలో పాముల పుష్ప శ్రీవాణి,రాజన్న దొరలకు చోటిచ్చి ఉప ముఖ్యమంత్రులుగా చేశారని,ఎస్టీ జనరల్ అయినప్పటికీ మహిలకు ప్రాధాన్యత ఇచ్చి స్రవంతిని నెల్లూరు మేయర్ గా చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డిదే నని అన్నారు.గిరిజన మహిళ ద్రౌపది ముర్మును రాష్ట్రపతి చేసేందుకు వైయస్సార్సీపీ తరపున నిండు మనస్సుతో మద్దతు తెలిపారని అన్నారు.చంద్రబాబు ఆర్థిక విధానాలతో ఎస్టీలు నష్టపోయారని,గతంలో ఏజెన్సీప్రాంతాల్లో విష జ్వరాల బారిన పడి ప్రజలు చనిపోయినా పట్టించుకోలేదని,ఎస్సీ,ఎస్టీల్లో ఎవరూనా పుట్టాలని అనుకుంటారా?అని చంద్రబాబు చేసిన వ్యాఖ్యాలు రాష్ట్రంలో ప్రజలందరినీ బాధించాయని గుర్తుచేశారు.దళితులు,గిరిజనుల్ని చంద్రబాబు కేవలం ఓటు బ్యాంకు గానే ఉపయోగించుకున్నాడని అన్నారు.సంక్షేమం గురించి మాట్లాడే అర్హత చంద్రబాబుకు లేదని,ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ ఇస్తున్న వాలంటీర్ వ్యవస్థ పై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయించి అవ్వా,తాతలకు,అనారోగ్యంతో బాధపడుతున్న వారికి తీరని అన్యాయం చేశాడని అన్నారు.బుడుగు,బాహీన వర్గాల సంక్షేమం కోసం పని చేస్తున్న వాలంటీర్ వ్యవస్థను చంద్రబాబు నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తున్నాడని అన్నారు. ప్రసన్నకుమార్ రెడ్డి కుటుంబంతో కోవూరు ప్రజలకు విడదీయలేని అనుబంధం ఏర్పడిపోయిందని,ఆ కుటుంబం నుంచి ఏకంగా 8 సార్లు అసెంబ్లీకి పంపించిన ఘనత ఈ ప్రాంత ప్రజలదేనని అన్నారు.ప్రతిపక్ష తేదేపా ఎమ్మెల్యే అభ్యర్థి ప్రశాంతికి అంతర్జాతీ యంగా వ్యాపారాలు ఉన్నాయని ఇక్కడి ప్రజలను ఆమె పట్టించుకోరని అన్నారు.నిత్యం ఎమ్మెల్యేగా,ఎంపీగా విజయసాయిరెడ్డి అనే నన్ను గెలిపించాలని,మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని అన్నారు .కోవూరు మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు పమంచి వెంకటేశ్వర్లు అతని అనుచరులు మొత్తం 80 మంది విజయసాయిరెడ్డి,ప్రసన్న కుమార్ రెడ్డి సమక్షంలో వైయస్సార్సీపి చేరారు.వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## సంక్షేమ పథకాలకు ఆటంకాలు కల్పిస్తున్న నారా చంద్రబాబునాయుడు



**కావలి రూరల్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను అన్నింటిని నెరవేరుస్తూ సంక్షేమ పథకాలు అందరికి అందే విధంగా ఒక మంచి పాలనను ప్రజలకు అందిస్తుంటే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాలు నిర్వీర్యం చేసేందుకు పెన్షన్లు ఇచ్చేందుకు ఇంటింటికి వెళ్లనీయకుండా సచివాలయంలో ఇవ్వాలని కోర్టుకు వెళ్లి దివ్యాంగులను, ముసలి వారికి తీవ్ర అన్యాయం చేస్తున్నారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి రూరల్ మండలంలోని ఆముదాలదిన్నె, తాళ్ళపాళెం, చెంచుగానిపాళెం, ఆర్‌సిపాళెం, చలంచర్ల, అడవి లక్ష్మీపురం గ్రామ పంచాయతీలలో సోమవారం ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాలలోని ప్రజలు బాణాసంచా కాలుస్తూ పూలవర్షం కురిపిస్తూ భారీ స్వాగతం పలికారు. అడుగడుగునా మహిళలు హారతులు ఇచ్చి దుశ్శాలువాలతో సత్కరించి బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చిన ఘనత సియం జగన్మోహన్‌రెడ్డిదేనన్నారు. అనేక పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడమే కాకుండా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. రైతులు ఎవరు నష్టపోకుండా వుండాలని ఒక్క ఎకరా కూడా ఎండిపోకుండా ప్రతి సంవత్సరం పంటలు పండించిన ఘనత సియం జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి తలుపులు తట్టి పెన్షన్ ఇస్తుంటే నారా చంద్రబాబునాయుడు పెన్షన్లు ఇంటింటికి వెళ్లి ఇవ్వరాదని కేవలం సచివాలయాల్లోనే ఇవ్వాలని కోర్టుకు వెళ్లడం జరిగిందన్నారు. దీని వల్ల దూరంగా వున్న సచివాలయాలకు ముసలివాళ్లు, దివ్యాంగులు వెళ్లి పెన్షన్ తీసుకోలేక ఎంతో ఇబ్బందులు పెట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. టిడిపి వాళ్లు వస్తే అడగండని మీరు మంచి చేయకపోగా మంచి చేసే వారిని ఎందుకు ఈ విధంగా ఇబ్బందులు పెడుతున్నారని అడగాలని కోరారు. సియం జగన్మోహన్‌రెడ్డి ఆశీస్సులతో ఎంపిగా విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యేగా మూడోసారి నేను పోటీ చేస్తున్నానని తెలిపారు. గత రెండు ఎన్నికలలో నన్ను గెలిపించారని ఇప్పుడు కూడా మంచి మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆముదాలదిన్నె నుండి ఏనుగులబావి వరకు రోడ్డు వేయడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో మిగిలిన రోడ్లు కూడా వేయడం జరుగుతుందని తెలిపారు. జగనన్న ఇళ్లు కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. మరలా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని చేసుకునేందుకు అందరు సిద్దంగా వుండాలని కోరారు. ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, జెడ్పీటీసీ సభ్యులు జంపాని రాఘవులు, మాజీ ఎయంసి డైరెక్టర్ కాటా శ్రీనివాసులురెడ్డి, ద్రోణాదుల వెంకట్రావు, ఆముదాలదిన్నె సర్పంచ్ ఉడా బ్రహ్మానందం, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముసునూరులో మహిళ మెడలో 3 సవర్ల బంగారు దండ చోరీ

**కావలి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త** కావలి మున్సిపాల్టీ పరిధిలోని ముసునూరు గ్రామానికి చెందిన మర్రిపోయిన కోటేశ్వరి, ఆమె భర్త కొండయ్యలు ఇంటి తలుపులు తీసి నిద్రిస్తుండగా సోమవారం తెల్లవారుజామున గుర్తు తెలియని దుండగులు ఇంట్లోకి ప్రవేశించారు.

నిద్రిస్తున్న కోటేశ్వరి మెడలో లక్షా 50 వేల రూపాయలు విలువ చేసే మూడు సవర్ల బంగారు దండను అపహరించారు. బాధితులు కావలి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రూరల్ సిఐ కె.శ్రీనివాసరావు గౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఓటింగ్ మిషన్ల గోడౌన్‌ల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాట్లు



నెల్లూరు అర్బన్,ఏప్రిల్1,ప్రభాతవార్త ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల గోడౌన్‌ల వద్ద పటిష్టమైన భద్రత కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ అధికారులను ఆదేశించా రు.సోమవారం స్థానిక రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయ ప్రాంగణంలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లను,వి.వి ప్యాడ్స్ గోడౌన్ లను జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరశీలించారు.అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎన్నికల కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.కమాండ్ కంట్రోల్ లో పని చేస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.లవన్న,నెల్లూరు రెవిన్యూ డివిజనల్ అధికారి మలోల,రాజకీ య పార్టీల ప్రతినిధులు శ్రీకాంత్‌రెడ్డి ,రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ పేర్కొన్న అభివృద్ధిని నిరూపిస్తే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తా

**వాలంటీర్ల వ్యవస్థపై తెలుగుదేశం కక్ష్యపూరితంగా వ్యవహరిస్తుంది**
**వాలంటీర్లు లేక రాష్ట్రంలో కోటి 40లక్షల మంది ప్రజల ఇబ్బందులు**
**ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి వెల్లడి**



**నెల్లూరు,ఏప్రిల్1 ప్రభాతవార్త-విద్య** మాజీ మంత్రి నారాయణ పేర్కొన్న విధంగా రాష్ట్రంలోపాటూ నెల్లూరు నగరంలో అభివృద్ధి జరిగిఉంటే నిరూ పించాలని, అలా నిరూపిస్తే వెంటనే తన ఎమ్మెల్సీ పదవికి రాజీమానా చేస్తానని తూర్పురాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, వైకాపా జిల్లా అధ్యక్షులు పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన ఆపార్టీ జిల్లా ప్రధాన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం నేతలు ఆదినుండి వాలంటీర్ల వ్యవస్థను , వారి పరితీరును దుయ్యబట్టం జరుగుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకుల కక్ష్యపూరిత చర్యల వలన రాష్ట్రంలోని సుమారు కోటి 40లక్షల మంది లబ్దిదారులు నేడు ఇబ్బందులకు గురి కావాల్సిన పరిస్థితి నెలకొందని దుయ్యబట్టారు. గత 5 సంవత్సరాలుగా ప్రతి నెల 1వ తేదీన వృద్దులకు ఇంటికి వెళ్లి మరీ వాలంటీర్లు వారి గౌరవ పెన్షన్‌ను అందించేవారిని కానీ నేటి నుండి ఆపరిస్థితి లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలోని వాలంటీర్లను ఇబ్బందులకు గురిచేస్తే ఇబ్బంది పడేది కేవలం వాలంటీర్లు మాత్రమే కాదని, ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. రాష్ట్రంలోని రెండులక్షల అరవై వేలమంది వాలంటీర్లను ఇబ్బందులకు గుర్తిచేశామని దేశం నాయకులు సంబరాలు చేసుకోవటం సరైన పద్దతి కాదని హితవు పలికారు. దీనిని బట్టీ తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయడు మనతత్వం అర్ధమౌతుందన్నారు. అలాగే మాజీ మంత్రి నారాయణ, కేంద్ర మంత్రిగా వెంకయ్యనాయుడు ఉన్న సమయంలో నగరాన్ని ఎదుకు స్మార్ట్ సిటీగా ప్రకటించలేదని ప్రశ్నించారు. నారాయణ మంత్రిగా ఉన్న సమయంలో ఆయన విద్యాసంస్థల అభివృద్ధిపై పెట్టిన శ్రద్ద రాష్ట్రంలోని యువతకు ఉపాది కలిగించే స్కిల్ డెవలెప్‌మెంట్ పై ఎందుకు పెట్టలేదని దుయ్యబట్టారు. దోమలు లేని నెల్లూరు నగరాన్ని చూపిస్తామని ప్రగలా భలు పలుకుతున్న నారాయణ గతంలో చేసిన అభివృది ఎంమేరకో ప్రజలకు చెప్పాలన్నారు. కేవలం అండర్‌గ్రౌండ్ డ్రైనేజీఉంటే దోమలు పోవని, ప్రస్తుతం 13వ డివిజన్‌లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ఉందని అయితే అక్కడ దోమలు లేవా అని ఎద్దేవా చేశారు. అభివృద్ధి నాతోనే సాధ్యమని నారాయణ ఎన్నికల ప్రచారాల్లో పుస్తకాలను విడుదల చేస్తున్నారని, అయితే పుస్తకాల్లో చెప్పిన విధంగా ఆయన చేసిన అభివృద్ధిని నిరూపిస్తే తాను తమ ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తానని స్పష్టం చేశారు. ఇప్పటికైనా దేశం నేతలు మాటలు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కాటంరెడ్డితో విజయసాయిరెడ్డి, బియంఆర్, ప్రతాప్‌రెడ్డిలు భేటి



**అల్లూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త** కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డితో ఆయన నివాసంలో సోమవారం మర్యాద పూర్వకంగా రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి, బీద మస్తాన్‌రావు, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, వైసిపి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, కొండూరు అనిల్‌బాబు, మన్నెమాల సుకుమార్‌రెడ్డిలు కలిసారు. విష్ణు నివాసంలో బ్రేక్‌ఫాస్ట్ తీసుకున్నారు.విష్ణువర్ధన్‌రెడ్డితో మాట్లాడారు. అనంతరం వైసిపి అగ్రనాయకులు సుమారు అరగంట పాటు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా నెల్లూరు వైసిపి అభ్యర్ధి విజయసాయిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈ నెల 3,4 తేదిలలో జిల్లాలోజరిగే పర్యటనలో సియం జగన్ సమక్షంలో విష్ణువర్ధన్‌రెడ్డి వైసిపి కండువ కప్పుకుంటారని తెలిపారు. విష్ణువర్ధన్‌రెడ్డి రాకతో కావలి నియోజకవర్గం, కోవూరు నియోజకవర్గం పార్టీ బలోపేతానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. బీద మస్తాన్‌రావు మాట్లాడుతూ విష్ణున్న వైసిపి పార్టీలోకి రావడం ఎంతో శుభసూచకమన్నారు. ప్రతాప్‌కుమారెడ్డి మాట్లాడుతూ విష్ణువర్దన్‌రెడ్డి వైసిపిలోకి రావడంతో కావలి నియోజకవర్గంలో పార్టీకి ఎంతో బలం చేకూరుతుందని తెలిపారు.తొలుత విష్ణువర్దన్‌రెడ్డి నివాసానికి విచ్చేసిన వైసిపి అగ్ర నాయకులకు విష్ణువర్దన్‌రెడ్డి, ఆయన అనుచరులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైసిపి నగర మండల కన్వీనర్ దండా కృష్ణారెడ్డి, రూరల్ కన్వీనర్ బీద రమేష్‌యాదవ్, నీలం సాయికుమార్, గోసల గోపాల్‌రెడ్డి, పద్మనాభరెడ్డి, బాలకృష్ణంరాజు, ఎర్రటపల్లి శేఖర్‌రెడ్డి, మండలంలోని వైసిపి నాయకులు, విష్ణువర్దన్‌రెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా నగరాన్ని తీర్ధిదిద్దుతాం



**నెల్లూరు,ఏప్రిల్1 ప్రభాతవార్త-విద్య** తనకు అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే నెల్లూరు నగరాన్ని అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా తీర్ధి దిద్దుతామని వైకాపా ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని 52వ డివిజన్ లోని రంగనాయకులపేట, రైలు కట్ట వీధి, మాడ వీదులు తదితర ప్రాంతాల్లో ఆయన వైకాపా జిల్లా అధ్యక్షులు పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్‌రావు, నెల్లూరు నగర శాసనసభ అభ్యర్థి ఎండీ.ఖలీల్ అహ్మద్‌తో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతు నెల్లూరులో విమానాశ్రయం, 150 ఎకరాల్లో స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఐటీ పార్కు, ఔటర్‌రింగురోడ్డు నిర్మాణం, రోడ్ల విస్తరణ , అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిరా ్మణం పూర్తిచేసామన్నారు. తెలుగుదేశం అభ్యర్థులు నారాయణ, వేమిరెడ్డిలు ఇద్దరు ఇద్దరేనని ఎవ్వరికీ ప్రజలు అవసరం లేదని వారికి వారి వారి వ్యాపారాలు చూసుకునేందుకే సమయం సరిపోదని ఎద్దేవా చేశారు. అలాటి వారు ప్రజా సమస్యలను ఎలా పట్టించుకుంటారని ప్రశ్నించారు. నెల్లూరు అభివృద్ధికి రూ.5200కోట్లు ఖర్చుచేశామని, అయితే ఆ అభివృద్ధి ఎక్కడా కనిపించటం లేదన్నారు. ఖర్చుచేశామన్న సొమ్ములో ఎంత వరకు సొంత జేబులో వేసుకున్నారో లెక్కచెప్పాలన్నారు. నెల్లూరు నగర అభ్యర్థిఖలీల్ అహ్మద్ తాను ఇద్దతం వ్యాపారస్తులం కాదని , ప్రజా సేవే పరమావధిగా పనిచేస్తామన్నారు. ప్రజలకు నిరంతం అందుబాటులో ఉంటూ వారికి సేవ చేస్తామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో నెల్లూరు ప్రజలకు సేవ చేసేందుకు వచ్చిన తనను ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఖలీల్ అహ్మద్ మాట్లాడుతు 52వ డివిజన్ వైకాపాకు ఖంచుకోటగా ఉందన్నారు. జగనన్న పదకాలు అన్నీ ఇండ్లకు అందుతున్నాయన్నారు. పేదలకు పెన్షన్స్ అందకుండా చంద్రబాబు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. వీరికి ప్రజలు బుద్దిచెప్పేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. అనంతరం శ్రీ తల్పగిరి రంగనాథస్వామి ఆలయంలో అభ్యర్థులు స్వామి వారిని దర్శించి ప్రత్యేకపూజలు గావించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## దైవసాక్షిగా రూపాయి తీసుకోలేదు : నామినేటెడ్ పదవి హామీ



**నెల్లూరు ఏప్రిల్ 1, ప్రభాతవార్త –వైద్యం** మా కులదైవమని శ్రీ వేంకటే శ్వరస్వామి సాక్షిగా చెపుతున్న వీపి ఆర్ దగ్గర నుంచి రూపాయి తీసు కోలేదని తెలుగుదేశం పార్టీ మాజీ కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి చెప్పాడు. సోమవారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో శ్రీనివాసులు రెడ్డి విలేఖరుల సమావేశం నిర్వహిం చాడు. ఈ సందర్భంగా ఆ యన మా ట్లాడుతూ ప్రశాంతిరెడ్డికి కోవూరు ఎమ్మెల్యే అభ్యర్ధిగా సీటు అధిష్టానం ఖరారు చేసిన నాటి నుంచి, ప్రజలు, సన్నిహితులు, అభిమానులు, ఎమ్మెల్యే సీటుని వీడి, వీపిఆర్ అందించిన ముడుపులకి తలొగ్గి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి పనిచేస్తున్నాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయన్నాడు. దీంతో మనస్తాపానికి గురైన నేను ఈ రోజు మీడియా ముందుకి వచ్చి అపోహ పడుతున్న వారందరికీ వివరణ ఇస్తున్నానన్నాడు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలే మాకు శిరోధార్యమని, సాక్షాత్తు బాబు దినేష్‌రెడ్డికి ఇంక వయస్సు ఉందని, ఈసారికి వీపిఆర్‌కి సీటు ఖరారు చేస్తున్నానని చెపుతూ, ఖచ్చితంగా దినేష్‌రెడ్డికి నామినేటెట్ పదవిని ఇస్తా నని ఆయనే హామీ ఇచ్చాడన్నారు. మాకు అధిష్టాన నిర్ణయమే శిరోధార్యంగా భావిస్తూ పార్టీ కోసం, కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపుకోసం పనిచేస్తున్నామన్నాడు. మమ్మల్ని అర్ధం చేసుకుని మాపై వచ్చిన ఆరోపణలలో నిజం లేదని, అలాంటి అపోహలని నమ్మవద్దంటూ, టీడీపీ గెలుపు కోసం కృషి చేయాలని ఆయన కోరారు.

## జగనన్న పన్నుల బాదుడలో జనం విలవిల



కావలి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త జగన్‌రెడ్డి పాలనలో పన్నుల బాదుడలో జనం విలవిలలాడిపోతున్నారని టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి ధ్వజమెత్తారు. కావలి పట్టణ తుఫాన్‌నగర్ 22వ వార్డులో సోమవారం జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రజలు అపూర్వస్వాగతం పలికారు. పూలవర్షం కురిపించారు. బాణాసంచా శబ్దాలతో ప్రజలు సందడి చేస్తూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రచార రథంపై ప్రజలకు కావ్య అభివాదం చేస్తూ మాట్లాడారు. వైసిపి పాలనలో ఇంటి పన్నులు రెట్టింపు అయ్యాయన్నారు. కరెంటు బిల్లులు భారీగా పెరిగిపోయాయన్నారు. యూనిట్ రూపాయి 40 పైసలు నుంచి 7 రూపాయలకు పెంచారన్నారు. ఆర్టీసీ చార్జీలు పెంచేశారన్నారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటడంతో పేద ప్రజలు కొనలేక తల్లడిల్లిపోతున్నారన్నారు. రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపించాలన్నారు. పేదల సంక్షేమమే ప్రధాన అజెండాగా పెట్టుకుని చంద్రబాబునాయుడు సంక్షేమ పాలన సాగిస్తారన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే వృద్దులకు 4 వేల రూపాయల పింఛను, మూడు వంట గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. నిరుద్యోగులకు 3 వేల రూపాయల భృతి, 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు ఇస్తామన్నారు. పాఠశాలకు వెళ్లే ప్రతి బిడ్డకు ఏడాదికి 15 వేల రూపాయలు ప్రోత్సాహంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో అమలవుతుందన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబును గద్దెనెక్కించాలన్నారు. తనకు ఒక్క అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలన్నారు. కావ్య ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రతి ఒక్కరిని ఆప్యాయతగా పలకరించారు. కావలి నియోజకవర్గాన్ని, పట్టణాన్ని అభివృద్ధి పథంలో పరుగులు తీయిస్తానన్నారు. తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన వెంటనే శాశ్విత మంచినీటి పరిష్కారాన్ని చేపడతానన్నారు. డ్రైన్లు నిర్మిస్తానన్నారు. ఇల్లు లేని ప్రతి ఒక్కరికి నివాసం కల్పిస్తానన్నారు. తాను రాజకీయాలు చేసేందుకు రాలేదన్నారు. అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు.ఉదయగిరి రోడ్డుకు సమాంతరంగా వంద అడుగుల రోడ్డును ఫైరాఫీసు రోడ్డుతో ఆర్‌వోబి ద్వారా అనుసంధానం చేస్తానన్నారు. క్లస్టర్ ఇన్‌చార్జ్ మన్నవ రవిచంద్ర, వార్డు ఇన్‌చార్జ్ కుందుర్తి కిరణ్, పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, ముస్లిం మైనార్టీ నాయకులు ఇమ్రాన్, ఎస్సీ సెల్ నాయకులు వసంతరావు, ఎస్టీ సెల్ నాయకులు దేవరకొండ మధు, జనసేన నేత షమి, బిజెపి నేత ఉదయలక్ష్మి తదితరులతో కావ్య ఇంటింటి ప్రచారం నిర్వహించి అందరిని ఆకట్టుకున్నారు.

## కాకాణి చేసిన అభివృద్ధి శూన్యం- శృతి



**మనుబోలు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మనుబోలులో రాష్ట్ర వ్యవసాయ మంత్రి వర్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి చేసిన అభివృద్ధి శూన్యమని తన మావయ్య మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అప్పట్లో చేసిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తుందని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కోడలు, సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సతీమణి శృతి విమర్శించారు. స్థానిక కోదండరామపురం పార్టీ కార్యాలయంలో సోమవారం సాయంత్రం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మనుబోలు పంచాయతీ అంతా పర్యటించానని చెప్పారు. సమస్యలు తీవ్రంగా ఉన్నాయని మీడియా దృష్టికి తెచ్చారు. తన మావయ్య మంత్రిగా ఉన్న సమయంలో రూ.6కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ మంజూరు చేయించారని, అప్పట్లో ఎన్నికల కోడ్ రావడం వల్ల నిలిచిపోయిందని ఆమె తెలిపారు. మనుబోలు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, సైడు కాలువ కట్టించి మెయిన్ కాలువలో కలపనందున ఎక్కడి డ్రైనేజీ అక్కడ నిలిచిపోయి దోమలకు నిలయంగా మారిందన్నారు. గ్రామానికి దక్షిణంగా తూర్పుగా పొలాలకు వెళ్లే డొంక మార్గాలు మా ప్రభుత్వం వస్తే నిధులు మంజూరు చేయించి రైతులకు దారి వసతి కల్పిస్తామన్నారు. కాలువల లైనింగ్, అట్టిడి దగ్గర మరమ్మత్తులు చేస్తామని హామీ ఇచ్చారు. చాలా మంది నిరుపేదలకు ఇళ్ల స్థలాలు లేవని, టీడీపీ అధికారంలోకి రాగానే తన మావయ్య చంద్రమోహన్‌రెడ్డి వీటిని మంజూరు చేసి పేదలకు న్యాయం చేస్తామని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు. ఈ మధ్య కాకాణి గోవర్ధన్‌రెడ్డి తనను ఉద్దేశించి వంటింటికి పరిమితం అన్నాడని, వటింట్లో వంట చేయగలం, కాకాణిని ఓడించి ఇంట్లో కూర్చోపెట్టే సత్తా మహిళలకు ఉందని ఆయన ఆరోపణలను తిప్పి కొట్టారు. ఈ కార్యక్రమంలో మిత్రపక్షాలైన బీజేపీ అధ్యక్షులు పెనమల్లి వెంకటకృష్ణారెడ్డి, జనసేన నాయకులు పెనుబాక ప్రసాద్, ఎస్‌కే కరిముల్లా, ఎస్‌కే జాకీర్, సుధాకర్‌లు పాల్గొన్నారు. టీడీపీ తిరుపతిపార్లమెంటు కార్యదర్శి పచ్చిపాల రామిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ నాయకులు రాయపాటి కిరణ్‌కుమార్, కలికి రమేష్‌రెడ్డి, కలికి సుధీర్‌రెడ్డి, ఏ.దామోదర్‌రెడ్డి, చల్లగిరి ప్రసాద్, మస్తాన్, చింతల వెంకటేశ్వర్లు, వినోద్, విద్య తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపుట్టపుపాలెంలో ఆత్మీయ సమావేశం



**ఉలవపాడు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** ఉలవపాడు మండలం పెదపుట్టపుపాలెం గ్రామంలో సోమవారం నెల్లూరు పార్లమెంటు టీడీపీ, జనసేన బీజేపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నియోజకవర్గ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు పర్యటించి గ్రామస్తులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. గ్రామంలో అభివృద్ధి, పార్టీ పరిస్థితి గురించి కొద్దిసేపు చర్చించారు. స్థానిక చెరువు కింద 600 ఎకరాలకు పైగా ఆయకట్టు ఉందని, గతంలో చెరువుకు నీటిని తరలించే కాలువ పనులు మధ్యలో నిలిచిపోయాయని, సాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు నేతల దృష్టికి తెచ్చారు. అలాగే సముద్రం దగ్గరకు వెళ్ళడానికి బకింగ్ హోమ్ కెనాల్ పైన బ్రిడ్జి నిర్మించాలని కోరారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే మన ప్రభుత్వంలో సమస్యలన్నీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అంతకముందు రెడ్డిపాలెం బస్టాండ్ వద్ద కొద్దిసేపు ఆగి స్థానికులతో మాట్లాడారు. గ్రామ పార్టీ అధ్యక్షులు ఆవుల రఘు, నాయకులు ఆవుల సోమయ్య, కొండూరి జయరాం, ప్రళయకావేరి రామమూర్తి, పుల్లా వెంకట్, పుల్లా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బుర్రాను మర్యాదపూర్వకంగా కలిసిన మండల నాయకులు



**ఉలవపాడు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కనిగిరి శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్‌యాదవ్‌ని ఉలవపాడు మండల అలగాయపాలెం వైసీపీ నాయకులు కలిసి తమ సంపూర్ణ మద్దతును తెలపడంతో పాటు పుష్పగుచ్ఛం అందించారు. బుర్రాను అఖండ మెజార్టీతో గెలిపించడంతో పాటు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి గెలుపు ఖాయమని వారు తెలిపారు. కందుకూరు నియోజకవర్గంలో మళ్లీ మళ్లీ వైసీపీ జెండా ఎగిరే వరకు మేము కృషి చేస్తామని బుర్రా మధుసూదన్‌యాదవ్‌కు వారు తెలిపారు.

## దోమలు నివారించి కావలి ప్రజల్ని ఆదుకోవాలి



**కావలి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** కావలి పట్టణంలో దోమల ఉధృతిని నివారించి కావలి ప్రజల్ని ఆదుకోవాలని సిపియం నేతలు డిమాండ్ చేశారు. సోమవారం కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్‌ను సిపియం నేతలు కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం జరిగిన కార్య క్రమంలో సిపి యం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడారు. కావలి పట్టణంలో రౌండ్‌దిక్లాక్ దోమల ఉధృతి పెరిగిందన్నారు. ప్రజలకు కంటి మీద కునుకు లేకుం డా వుందన్నారు. దోమల నివార ణకు చర్యలు చేపట్టడంలో మున్సిపల్ అధికారులు, సిబ్బం ది ఘోరంగా వైఫల్యం చెందారన్నారు. దోమల నివారణకు ఆయిల్ బాల్స్, ఫాగింగ్ ఎప్పటికప్పుడు చేయాల్సి వున్నప్పటికీ అది జరగడం లేదన్నారు. సంవత్సరానికి ఒకసారి కంటి తుడుపు చర్యలుగా దోమల నివారణకు చర్యలు చేపడుతున్నారన్నారు. దోమలు పగలు, రాత్రి తేడా లేకుండా విపరీతంగా ప్రజలపై దాడి చేస్తున్నాయన్నారు. దోమలు కుట్టిన చోట శరీరంపై దురద వచ్చి ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు దోమల నివారణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా పట్టణ నివాస ప్రాంతాలలో వీధి లైట్లు, సెంట్రల్ లైటింగ్, ఉదయగిరి బ్రిడ్జిపై లైట్లు వెలగడం లేదన్నారు. చీకటి పడితే ప్రజలు, పాదచారులు, ద్విచక్రవాహనదారులు రాకపోకలు సాగించలేకపోతున్నారన్నారు. దోమల నివారణతో పాటు విద్యుత్ లైట్లు వెలిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం నాయకులు బి.మధుసూదన్‌రావు, పి.తిరుపాలు, బోగిశెట్టి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలంరెడ్డి కుటుంబాన్ని ఎమ్మెల్యే మేకపాటి పరామర్శ



**చేజర్ల ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** చేజర్ల మండలం వైసిప నాయ కులు పోలంరెడ్డి చంద్ర శేఖర్‌రెడ్డి వారి తల్లి పోలంరెడ్డి రమణమ్మ మృతి చెందడంతో ఆమె భౌతిక కాయానికి ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండలంలోని గాలిపాళెం గ్రామానికి విచ్చేసి పోలంరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తల్లి మృతి చెందారన్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేకపటి విక్రమ్‌రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయనతోపాటు వైసిపినాయకులున్నారు.

## పించన్‌కోసం ఎదురు చూపులు.



**కలిగిరి, ఏప్రేల్01, ప్రభాతవార్త :** ప్రతినెల 1వ తేదీ ఉదయం 5గంటలకే వచ్చే పించన్‌కోసం సోమవారం ఎవచూ వచ్చి పించన్ ఇవ్వకపోవడంతో ఎదురు చూస్తున్న ప్రజలకు ఏప్రేల్ 1వ తేదీ పించన్ రాకపోవడంతో పించన్‌దారులు . రోడ్లపైకివచ్చి పించన్ కోసం ఎదురు చూస్తున్నారు. గత 5సంవత్సరాలుగా వాలెంటీర్ల ద్వారా ప్రభుత్వం ఇంటికీ వెళ్లి 1వ తేదీఉదయం 5గంటలకే అవ్వతాతలకు పించన్ అందజేస్తుంది. పించన్‌డబ్బులతో ఆదారపడే చాలామంది నిరుపేదలకు, ముసలి వారికి అనారోగ్యం పాలైన వారికి ఇది ఎంతగానో ఉపయోగ పడుతుంది. దీనికే పించన్‌దారులు అలవాటు పడిఉన్నారు. ఈ క్రమంలో 1వ తేదీ పించన్‌రాకపోవడంతో తమకు రావాలిన పించన్‌కోసం అనేకమంది ఎదురు చూస్తున్నారు. ఇది ఇలా ఉంటే సార్వత్రిక ఎన్నికల దృష్యా ఎన్నికల కమీషన్ ఆదేశాల ప్రకారం ఎన్నికల కోడ్ అమలులోఉండడం వాలెంటీర్లు పించన్ పంచరాదని ఎన్నికల కోడ్ ఆదేశాలతో ప్రభుత్వం వారిని పక్కన పెట్టింది. అంతేగాక మార్చినెలకావడంతో బ్యాంకుల్లో లెక్కలు చూసుకోవడం, వరస సెలవులు రావడంతో 1వ తేదీ పించన్ పంపిణీ జరగనందున పించన్‌దారులు ఏమిజరిగిందంటూ గుసగుసలాడుకుంటున్నారు.

## సచివాలయాలద్వారా 3నుండి 8వరకూ పించన్ల పంపిణీ.



**కలిగిరి, ఏప్రేల్01, ప్రభాతవార్త ;** ప్రభుత్వ అదేశాల మేరకు ఈనెల 3వతేదీనుండి 8వతేదీవరకు అన్ని సచివాలయాల ద్వారా పించన్‌కార్యక్రమం జరుగుతుందని కలిగిరి యంపిడిఓ యం. రంగ సుబ్బరాయుడు తెలిపారు. సోమవారం పించన్ల పంపిణీపై మండలంలోని అదికారులు, సచివాల శిబ్బందితో యంపిడిఓ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సిబ్బందికి పించనన పంపిణీపై అనుసరించాల్సిన విదానంపై వివరించారు. అనంతరం ప్రభాతవార్తతో మాట్లాడుతూ ప్రతినెల 1వ తేదీ ఇచ్చే పించన్ ఈనెల వరస శలవులు రావడం, బ్యాంక్ సంవత్సర లెక్కలతో కొంత ఆలస్యం జరిగిందన్నారు. జిల్లా పిడి ఆదేశాలమేరకు 3వ తేదీన బ్యాంకునుండి డబ్బులు తెచ్చి పించన్‌దారులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పించన్ పంపిణీ గతంలోలా కాకుండా ఏప్రేల్, మే, జూన్ మాసాలకు సచివాలయాలనుండి పించన్ పంపిణీ చేయడం జరుగుందన్నారు. ప్రతిసచివాలయం పరిదిలో ఈనెల3నుండి 8వ తేదీవరకు పించన్ పంపిణీ జరుగుతుందన్నారు. మే, జూన్‌నెలల్లో 1నుండి 5వతేదీవరకు సచివాలయాలద్వారా పించన్ పంపిణీచేయడం జరుగుతందన్నారు. ఈపంపిణీకార్యక్రమం ప్రతిసచి వాల యంలో 6 మంది శిబ్బంది ఉంటారని 6కౌంటర్లలో పించన్ పంపిణీ జరుగుతుందని ఎలాంటి ఇబ్బం దులకు తావులేకుండా పించన్ పంపిణీజరుగుతుందన్నారు. పించన్‌కోసం రాలేనివారిని గుర్తించిసచివాలయ శిబ్బందిద్వారా ఇంటివెళ్లికూడా పించన్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా మండల అదికారులు పర్యవేక్షణ పించన్ పంపిణీ జరుగుతుందని యంపిడిఓ తెలిపారు.

## సమస్యాత్మక గ్రామాల్లో పోలీసు కవాతు



**మనుబోలు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మనుబోలు, బద్దివోలు, కాగితాలపూరు, లక్ష్మీనర సింహాపురం, యాచవరం, వెంకన్న పాలెం గ్రామాల్లో కేంద్ర బలగాలు కవాతు నిర్వహించారు. ఎన్నికలు స మీపిస్తున్న తరుణంలో కేంద్ర బల గాలు వచ్చి మార్చ్‌పాగ్ నిర్వహిం చడం ఆనవాయితీ వస్తుంది. ఈ నేపథ్యంలో ఎస్సై అజయ్‌కుమార్ సమక్షంలో పోలీసు కవాతు సోమవారం ఉదయం నిర్వహించారు. సుమారు 45 మంది కేంద్ర బలగాలు ఈ కవాతులో పాల్గొన్నారు. సమస్యాత్మక గ్రామాలను గుర్తించి ఎక్కడ అల్లర్లు, గొడవలు జరగకుండా ఉండేందుకు పోలీసులు ముందస్తు హెచ్చరికలో భాగంగా ఈ కవాతు నిర్వహించినట్లు ఎస్సై విజయ్‌కుమార్ తెలిపారు.

## వైసిపిని గెలిపించాలంటూ పాపకన్న దయాకర్ రెడ్డి ప్రచారం



**రాపూరు, ఏప్రిల్1ప్రభాతవార్త :** వచ్చే నెలలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో అధికార వైసిపి పార్టీని తిరిగి ఓట్లు వేసి గెలిపించాలని రాపూరు మండల వైఎస్‌ఆర్‌సిపి కన్వీనర్ పాపకన్ను దయాకర్ రెడ్డి కోరారు. సోమవారం మండల కేంద్రమైన రాపూరులో కాపు వీధిలో ఆయన వెంకటగిరి ఎమ్మెల్యేగా నేదురుమల్లి రాంకుమార్ రెడ్డికి, తిరుపతి పార్లమెంటు సభ్యునిగా డాక్టర్ మద్దిల గురుమూర్తికి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎన్నికలలో వీరి విజయంతో తిరిగి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి భాద్యతలు స్వీకరించి ప్రజలకు మరిన్ని మెరుగైన అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బత్తిన పట్టాభి రామి రెడ్డి, మేడా సునీల్ కుమార్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ మైనారిటీ కార్యదర్శి డాక్టర్ ఖాధర్ భాషా, నాయకులు ఏటూరు మురళీమోహన్ రెడ్డి, రాపూరు బిట్ 1 సచివాలయం కన్వీనర్‌లు మాదమాల పిచ్చి రెడ్డి, దమ్మాయి రమణయ్య, నాయకులు గుండు రాఘవయ్య, ఏటూరు విజయ శేఖర్ రెడ్డి, ఏటూరు రమణా రెడ్డి, బొమ్మిరెడ్డి రమణా రెడ్డి, విజనగిరి గురవయ్య, వెంకటసుబ్బయ్య, మోషే, తదితరులున్నారు. సిద్దవరం పంచాయితీలో వైస్ యంపీపీ పెంచల రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ నారాయణ రెడ్డిలు రాంకుమార్ రెడ్డి గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు.

## ఘాట్ రోడ్డులో ఆటో బోల్తా..పలువురికి గాయాలు



**రాపూరు, ఏప్రిల్1ప్రభాతవార్త :** రాపూరు..చిట్వేలి ఘాట్ రోడ్డులో సోమవారం సాయంత్రం ఆటో బోల్తా పడిన సంఘటనలో పలువురికి గాయాలయ్యాయి. రాపూరు మండలం పంగిలి గ్రామానికి చెందిన పలువురు గిరిజనులు ఘాట్ రోడ్డులోని కోండలలో బతుకుజీవనం నిమిత్తం ఉసిరి కాయాలు కోసుకునేం దుకు ఆటోలో వెల్లి కాయలు కోసుకోని తిరిగి వస్తుండగా ఘాట్‌రోడ్డులోని మలుపు వద్ద అటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటోలోని నలుగురికి తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం రాపూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరిలో ఇద్దరిని మెరుగైన చికిత్స నిమిత్తంనెల్లూరుకు 108 వాహనంలో తరలించారు.

## పోలీంగ్ కేంద్రాల వద్ద అన్ని వసతులు వుండేలా చూడండి



**రాపూరు, ఏప్రిల్1 ప్రభాతవార్త :** మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు అన్ని వసతులు వుండేలా చూడాలని బిఎల్‌ఓలకు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు రాపూరు మండల తహశిల్దార్ వెంకటస్వామి సూచించారు. సోమవారం ఆయన రాపూరు మండల పరిషత్ సమావేశ మందిరంలో బిఎల్‌ఓలతో, ప్రధానోపాధ్యాయులతో, ఎన్నికల అధికారులతో సమావేశం నిర్వహించారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో తప్పని సరిగి కిటికిలు, విద్యుత్, నీటి సరఫరా వంటి సౌకర్యాలతో పాటు ప్రతి పోలింగ్ కేంద్రంలో వృద్దులు, వికలాంగులు, ఓటువేసేందుకు వీలుగా ర్యాంపులు వుండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అన్ని పోలింగ్ కేంద్రాల బిఎల్‌ఓలు, ఎన్నికల సిబ్బంది, ప్రధానోపాధ్యయులు, యంఇఓ శ్రీనివాసులు, వ్యవసాయాధికారి సోమశేఖర్, హౌసింగ్, ఇరిగేషన్ ఎఇలు రామకృష్ణ, సర్దార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ అంజనేయులు, యంఇఓ 2 జిలానీ బాషా తదితరులున్నారు.

## వైకాపా నేతల బెదిరింపులకు బెదిరేది లేదు



**వింజమూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** మండలంలో వైసిపి నేతల బెదిరింపులకు తెలుగుదేశం నేతలు బెదరరని అంతే ధైర్యంతో ఉంటారని మండల టిడిపి కన్వీనర్ గొ ంగటి రఘునాధరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని కాటేపల్లి గ్రామంలో ఎంపిటిసిసభ్యులు పల్లాపురుషోత్తం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో గొంగటి రఘునాధరెడ్డి, వనిపెంట వెంకటసుబ్బారెడ్డిలు మాట్లాడుతూ కాటేపల్లి ఎంపిటిసి సభ్యులు వైసిపి తరపున గెలిచినా సముచిత స్థానం లేకపోవడం ఒక బిసి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అనే చిన్నచూపుతో వైసిపి నేతలు చేసిన అవమానాలకు పురుషోత్తం తెలుగుదేశంపార్టీలో చేరితే సహించలేని వైసిపి నేతలు పురుషోత్తం దిష్టిబొమ్మను తగులబెట్టడం వారి ఓటమికి నిదర్శనమన్నారు. వైసిపి నేతలు చేసిన అరాచకాలు సిగ్గుమాలినతనంగా ఉన్నాయని, ధైర్యముంటే ఎదురు వచ్చి ఎదుర్కోవాలే తప్ప దిష్టిబొమ్మను కాల్చడంతో ఏం ఒరుగుతుందన్నారు. వైసిపి నాయకులు చేసిన దౌర్జన్యాలకు , రౌడీయిజానికి భయపడేది లేదన్నారు. పార్టీ మారడం వ్యక్తిగత హక్కు అని ప్రభుత్వం నచ్చకపోయినా, నాయకులు నచ్చకపోయినా పార్టీలు మారడం సహజమేనన్నారు. ఒకరి స్వేచ్ఛను కాలరాయడానికి ఎవరికీ హక్కు లేదన్నారు. వైసిపి నేతలు వింతపోకడలు, వికృతచేష్టలు మాని వారు చేసిన అభివృద్ధి ఏంటో చూపి ప్రజల మన్ననలు పొందాలన్నారు. ఇకనైనా ఇలాంటి దురాగతాలను మానుకొని మంచిగా మెలగాలని హితవు పలికారు. తనస్వప్రయోజనాలను మానుకొని కన్నభూమికి సేవ చేయాలనే ఉద్దేశంతో ఆదాయ మార్గాలను వదులుకొని ప్రజలకోసం ప్రజలముందు నిలబడిన నాయకులు కాకర్ల సురేష్ , వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలన్నారు. ఇరువురు వారి వారి ట్రస్ట్ ద్వారా ప్రతి పల్లెకు శుద్దినీరు , వైద్య ఆరోగ్య శిబిరాలు, నిరుద్యోగ భృతి ఇలా ఎన్నో అవకాశాలను కల్పించారన్నారు. వింజమూరు మండల పరిషత్ బోర్డ్ మెంబర్లు 3వ వంతు సభ్యులు ప్రసుత్త వైసిపి పాలనను వ్యతిరేకించి వింజమూరులో చంద్రబాబు నాయుడు వచ్చిన సందర్భంగా కాకర్ల సురేష్ సేవా గుణానికి మెచ్చి 6మంది ఎంపిటిసి సభ్యులు తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నకొద్ది పల్లెల్లో రౌడీయిజం , భయానకం కల్పించి ఎన్నికల్లో లబ్ధిపొందాలని చూస్తే వారి ఆటలు సాగనివ్వమన్నారు. కాటేపల్లి పంచాయతీకి సుమారు 20లక్షల రూపాయలు తన సొంత నిధులు వెచ్చించి రహదారి మరమ్మత్తులు చేయించి , గది నిర్మాణం చేయించానని సుబ్బారెడ్డి పేర్కొన్నారు. దిష్టిబొమ్మలను తగులబెట్టే నేతలు ప్రజా సేవకుల పక్షాన ఉంటారా , అభివృద్ధి నిరోధకుల పట్టన ఉంటారా అన్న విషయాన్ని తెల్చుకోవాలన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి భారీ మెజార్టీ సాధిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు పల్లా పురుషోత్తం , జయంతిరెడ్డి , భవాని, చల్లా శ్రీనివాసులు, గూడా నరసారెడ్డి, దాట్ల కృష్ణారెడ్డి, గణపం రామకృష్ణారెడ్డి, పల్లా మల్లిఖార్జున, మండాది చినరాఘవరెడ్డి, పెద రాఘవరెడ్డి , కోదూరు నాగిరెడ్డి, వేణుగోపాల్ యాదవ్, కొండపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ముఖ్యనేతలతో సమావేశం నేడే



**వింజమూరు, ఏప్రిల్1, ప్రభాతవార్త :** వింజమూరులోని ఎస్‌వి కన్వెన్షన్ హాలో ్ల వింజమూరు, కలిగిరి, కొండాపురం మండలాలకు చెందిన టిడిపి, బిజెపి, జనసేన ముఖ్య నేతల సమావేశం జరుగుతుందని ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ తెలిపారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఉదయగిరిలో టిడిపి గెలుపే లక్ష్యంగా ఈసమావేశం జరుగుతుందన్నారు. ఈసమావేశంలో నెల్లూరు ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీదా రవిచంద్ర, ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి, ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావ్, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, కంభం విజయరామిరెడ్డి, వంటేరు వేణుగోపాల్‌రెడ్డి, జిల్లాపరిషత్ మాజీ చైర్మెన్ చెంచలబాబు యాదవ్ , తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతకుమారి హాజరవుతారన్నారు. ఈ సమావేశంలో నాయకులు, కార్యకర్తల సూచనలు, సలహాలతో పల్లెపల్లెకు కాకర్ల కార్యక్రమం ప్రారంభిస్తారన్నారు.

## పెదరాముడుపాళెంలో కాటంగారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించిన కావ్య



**కావలి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం తుమ్మలపెంట పంచాయతీ పెదరాముడుపాళెంలో ఇటీవల మృతి చెందిన కాటంగారి చినగోపాల్ కుటుంబ సభ్యుల్ని సోమవారం కావలి టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అండగా వుంటానని భరోసా ఇచ్చారు. ఆయన వెంట టిడిపి రూరల్ మండల అధ్యక్షుడు ఆవుల రామకృష్ణ, మత్స్యకార నేతలు పాల్గొన్నారు.

## బిజెపి కార్యాలయానికి విచ్చేసిన ఆనం



**ఆత్మకూరు, ఏప్రిల్1, ప్రభాతవార్త :** ఆత్మకూరు పట్టణంలోని బిజెపి కార్యాలయానికి సోమవారం టిడిపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామ నారాయణరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కె.మల్లిఖార్జునరెడ్డి, కుడుముల సుధా కర్‌రెడ్డిలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆనం రామనారా యణరెడ్డి మాట్లా డుతూ ఎన్‌డిఎ కూటమిలో ఉన్న టిడిపి అభ్యర్థి గా ఆత్మకూరు నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న తమ విజయానికి బిజెపి పార్టీ సహకరిం చాలని కోరారు. తమ మద్ధతు పూర్తిస్థాయిలో ఉంటుందని తమ పార్టీ నాయకులతో కలసి ప్రచారం నిర్వహిస్తూ ఎన్‌డిఎ కూటమి ద్వారా పోటీచేస్తున్న అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థుల విజయానికి పూర్తి సహకారం అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదరి ్శ దావా పెంచలరావ్, మండల టిడిపి అధ్యక్షుడు తుమ్మలచంద్రారెడ్డి , కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, ఇరుపార్టీల నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## ఉదయగిరిలో భానుడి తాపానికి అల్లాడుతున్న ప్రజలు



**ఉదయగిరి, ఏప్రిల్1, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరిలోని ప్రాంత ప్రజలు వేసవి తాపాన్ని తట్టుకోలేకపోతున్నారు. గత కొన్ని రోజులుగా భానుడి భగభగలు ఊపందు కున్నాయి. పలు ప్రాంతాలలో ప్రజలు వడదెబ్బకు గురవు తున్నారు. ఉదయ గిరి సామాజిక ఆరోగ్య కేంద్రం లో ఉదయగిరి మండలం కొండయ్య పాలెం గ్రామా నికి చెందిన వృద్ధులు వడదెబ్బ కు గురై ఆసుపత్రి లో చేరారు. ఈ సం దర్భంగా డాక్టర్ ఠాగూర్ మాట్లాడుతూ వేసవిలో వడదెబ్బకు గురికాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసర పరి స్థితుల్లో మాత్రమే గొడుగు కానీ ఏదైనా వస్త్రం రక్షణగా ఉపయోగించుకుని బయటకు రావాలని ఎక్కువగా నీరు తాగాలని సూచించారు. వడదెబ్బ తగిలిన రోగులను వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి ప్రథమ చికిత్స అందించాలని ఆయన సూచించారు. మహిళలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## ఆర్ఎస్ఆర్‌లో ఘనంగా కార్నివాల్ 2కె24



**బిట్రగుంట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** బోగోలు మండలం కడనూతల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బ రామి రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో 'ఆర్ఎస్ఆర్ కార్నివాల్ 2కె24' పేరుతో యూత్ హంగామా జరిగి నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి.ఎన్.రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యూత్ హంగామాలో జ్యూక్ బాక్స్, ఫ్లవర్ స్టాల్, కాయిన్ ఇన్ ది బకెట్, హిట్ ది గ్లాస్, రింగ్ రాజా ఫుడ్ కోర్టు, జ్యూస్ స్టాల్ వంటి స్టాల్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జ్యూక్ బాక్స్ సౌండ్‌తో క్యాంపస్ అంతా ప్రతిధ్వని ఇచ్చిందన్నారు. రకరకాల రుచులతో ఫుడ్ కోర్టు ప్రత్యేకత చాటుకుందన్నారు. రింగ్ రాజా స్టాల్, హిట్ ది గ్లాస్ స్టాల్స్ విద్యార్థిని, విద్యార్థునులను ఆకట్టుకున్నాయని తెలిపారు. ఈ ప్రోగ్రాం వల్ల వ్యాపార లావాదేవీలను విద్యార్థి దశలోనే నేర్చుకొనుటకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. సాయంత్రం విద్యార్థిని, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అడ్మినిస్ట్రేషన్ అధికారి ఆర్.వి.రమణారెడ్డి, కార్నివాల్ కన్వీనర్ వి.సునీల్‌రెడ్డి, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా పడుగుపాడు సహకార సొసైటీ



**కోవూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** సహకార వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి పైలెట్ ప్రాజెక్టుగా జిల్లాలో రెండు సొసైటీలను ఎంపిక చేయడం జరిగిందని, అందులో ఒకటి పడుగు పాడు సహకార సొసైటీ అని జిల్లా సహకార శాఖాధికారి గుర్రప్ప అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పడుగు పాడు సహకార పరపతి సంఘాన్ని సోమవారం ఆయన ఆకస్మికంగా పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార వ్యవస్థ 1904లో ఏర్పడిందని, అప్పటి నుంచి రైతులకు , ప్రజలకు మేలైన అభివృద్ధి చేస్తూనే ఉందన్నారు. ప్రస్తుతం 67 వేల సహకార సొసైటీలను 250 కోట్ల వ్యయంతో కంప్యూటీకరణ కార్యక్రమాన్ని చేపడుతు న్నామన్నారు. పూర్తిస్థాయిలో కంప్యూటీకరణ పూర్తయితే మొబైల్ బ్యాంకింగ్ కూడా వచ్చే అవకాశం కూడా ఉంటుందన్నారు. దీంతో పాటు కంప్యూటీకరణ వలన రైతులకు కూడా అనేక ఉపయోగాలు ఉన్నాయన్నారు. పడుగుపాడు సహకార సొసైటీ రైతుల సేవలో పూర్తిగా తరిస్తుందన్నారు. ఇక్కడ రుణాల రికవరీ కూడా బాగుందని, ముఖ్యంగా హౌసింగ్ రుణాల విషయంలో డాక్యుమెంట్ పరిశీలన పారదర్శకంగా ఉండాలన్నారు. అదేవిధంగా సహకార సొసైటీలో ఏర్పాటుచ చేసిన బ్యాంక్ ద్వారా బంగారు రుణాలపై ఇప్పటివరకు 7 కోట్ల మేర రుణాలు ఇవ్వడం మంచి కార్యక్రమం అన్నారు. ముఖ్యంగా ఈ సొసైటీకి డిపాజిట్లు మేర నాలుగు కోట్లు రావడం శుభపరిణామమని, ఇందుకు పాలకవర్గం, సొసైటీ సీఈవోల సహకార ఎక్కువగా ఉందన్నారు. ప్రస్తుతం సొసైటీ పరిధిలో 500 మెట్రిక్ సామర్థ్యం గల నాలుగు గోదా ములు పూర్తయినాయని, వాటిని సివిల్ సప్లయిస్ శాఖకు అద్దెకు ఇచ్చే ప్రణాళికలు రూపొం దిస్తున్నా మన్నారు. రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర అందించేందుకే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇందుకు ముఖ్య కారణం దళారీ వ్యవస్థ రాకుండా చర్యలు తీసుకోవడమే అన్నారు. ప్రస్తుతం ధాన్యం ధర రైతులకు ఆశాజనకంగా ఉందన్నారు. అనంతరం ఆయన సొసైటీ ప్రాంగణంలో నిర్మిస్తున్న 500 మెట్రిక్ సామర్థ్యం గల గోదాములను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఇన్‌స్పెక్టర్ రసూల్, ఆడిటర్ సుబ్బారెడ్డి, సొసైటీ సీఈవో గోవర్ధన్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## రోగనిరోధక శక్తి పెంచేందుకు పెద్దలకు కూడా బీసీజీ



**కోవూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** రానున్న రోజుల్లో 60 సంవత్సరాలు దాటిన వృద్ధులకు కూడా వారిలో రోగనిరోధక శక్తిని మరింత పెంచేందుకు బీసీజీ వ్యాక్సినేషన్ వేసేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు జిల్లా ఎయిడ్స్, క్షయ, టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ ఖాదర్‌వలి తెలిపారు. కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా ఈ బీసీజీ వ్యాక్సినేషన్ ఇప్పటివరకు చిన్న పిల్లలకు మాత్రమే వాడుతున్నామని, వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు కూడా ఈ బీసీజీ వ్యాక్సినేషన్ వేసేందుకు త్వరలో చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రధానంగా ఈ బీసీజీ వ్యాక్సినేషన్‌ను టీబీ సోకి ఐదు నెలలు గడిచిన వారికి, 60 సంవత్సరాలు పైబడిన వారికి , షుగర్ వ్యాధి గ్రస్తులకు వేసేందుకు ప్రస్తుతం సర్వే కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభించడం జరుగుతుందన్నారు. అయితే ఈ వ్యాక్సినేషన్‌ను గర్భవతులు, బాలింతలు, హెచ్ఐవీ వ్యాధిగ్రస్తులకు ఈ బీసీజీ వ్యాక్సినేషన్‌ను వేయడం జరగదన్నారు. అంతకుముందు ఆయన సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న ప్రయోగశాలలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ల్యాబ్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. టెస్ట్‌ల సంఖ్యను పెంచేలా దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ విజేత, వైద్యులు డాక్టర్ వెంకటాచలపతి గౌడ్, డాక్టర్ సలావుద్దీన్, డాక్టర్ పెంచలయ్య, తదితరులు ఉన్నారు.

## పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ



**సంగం ఏఫ్రిల్ 1 ప్రభాతార్త :** సంగం మండలం దువ్వూరు, మర్రిపాడు గ్రామా లలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆత్మ కూరు నియోజ కవర్గం ఇంచార్జి నలిశెట్టి శ్రీదర్ ,ఉపాధ్యాక్షులు, ఆత్మ కూరు ని యోజకవర్గ చిరంజీవి యువత అధ్య క్షులు దాడి భాను కిరణ్, ఆత్మకూ రు నియోజకవర్గ జనసేన పార్టీ ఐటి కో ఆర్డినేటర్ పులిపాటి అనీల్‌కుమార్ (ఎన్ఆర్ఐ) సహకా రంతో నిరుపేద కు టుంబాలకు నిత్యావసర సరుకులు అందజేశారు. సింగిరి పెంచలమ్మ,ఊటుకూరు పద్మ మరియు దేవుళ్ళ లక్ష్మమ్మ భర్త వెంకటేశ్వర్లు, యనమల రమణయ్య, నాలుగు నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరు కులు అందజేశారు. ఈకార్యక్రమంలో జనసేన పార్టీ సంగం మండలం ఉపాధ్యాక్షులు చల్లా రవీంద్ర, జనసైనికులు, వీరమహిళలతో కలిసి ఈకార్య క్రమాన్ని నిర్వహించారు. రానున్న ఎన్నికలలో టిడిపి, జనసేన,బిజెపి అభ్యర్ధులను ప్రజలు ఆదరిస్తారని అన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ సంఘం మండలం నాయకులు చిరంజీవి యువత సంఘం మండలాధ్యక్షులు అత్తిపాటి కృష్ణమోహన్, సంఘం మండలం జనసేన పార్టీ ఉపాధ్యాక్షులు చల్లా రవిచంద్ర, జనసేన పార్టీ సంఘం మండలం కోశాధికారి ఘంటసాల తిరుమలేష్, కార్యదర్శి యామల రాజా, నెల్లూరు వెంకటేశ్వర్లు, మర్రిపాడు టిడిపినాయకులు భీమయ్య, శ్రీహరి, వెంకటేశ్వర్లు, పార్ధసారది, మర్రిపాడు జనసేన నాయకులు వినయ్ ,వెంకటేశ్వర్లు, అజయ్, మనో హర్, మస్తాన్, రాజేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## 200 రూపాయల పెన్షన్‌ను 2 వేలకు పెంచిన మహనీయుడు చంద్రన్న



**కావలి రూరల్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** వైసిపి ప్రభుత్వం రాక ముందు 200 రూపాయలు వున్న పెన్షన్‌ను ఏకధాటిగా 2 వేల రూపాయలకు పెంచి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పెన్షన్‌దారుల్లో వెలుగులు నింపారని కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ దివ్యాంగుల విభాగం అధ్యక్షులు నన్నూరి మాధవ తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దివ్యాంగులు, వృద్ధులపై కక్షపూరితంగా వ్యవహరిస్తూ వారికి ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా ఖజానాను ఖాళీ చేయడం జరిగిందని తెలిపారు. తప్పులను కప్పిపుచ్చుకోవడానికి పెన్షన్ పంపిణీని తెలుగుదేశం పార్టీ అడ్డుకుంటుందని సియం జగన్మోహన్‌రెడ్డి చేసే విష ప్రచారాన్ని చూసి ప్రజలు వైసిపిని చీకొడుతున్నారని తెలిపారు. ఇక నుండి వైసిపి ఆటలు సాగనివ్వమని రానున్న ఎన్నికలలో ఆ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించి టిడిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుని నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమాన్ని గడపగడపకు అందించి ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాలలో దేశంలోనే నెంబర్ స్థానంలో సగర్వంగా నిలుపుకుందామని తెలిపారు.

## ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పదు



**నెల్లూరు టౌన్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అని ఐసీడీఎస్ జిల్లా ప్రాజెక్టు డైరక్టర్ బి.హేన సుజన్ అన్నారు. జిల్లా కేంద్రమైన నెల్లూరులోని ఐసీడీఎస్ జిల్లా ప్రాజెక్టు డైరక్టర్ కార్యాల యంలో టైపిస్టుగా పనిచేస్తూ మార్చి 31వ తేదీన హుసేన్‌సా హెబ్ ఉద్యోగ విరమణ పొందారు. ఈసం దర్భంగా సోమవారం ఆయనకు ఆత్మీయ సమా వేశం సభ నిర్వహించి ఘనంగా సన్మా నించి వీడ్కోలు పలికారు. ఈ సభకు ముఖ్య అతిధిగా పాల్గొన్న ప్రాజెక్టు డైరక్టర్ హేన సుజన్ మాట్లాడుతూ సాహెబ్ నాలుగో తరగతి ఉద్యోగిగా డిపార్టుమెంట్‌లో చేరి 33 సంవత్సరాలు సేవలు అందించి ఉద్యోగ విరమణ చేశారని, ఈ 33 సంవ త్సరాలు ఆయన ఎలాంటి రిమార్కు లేకుండా అధికారులు ప్రశంసలు పొందడం విశేషం అన్నారు. ఉద్యోగ విరమణ చేయాల్సి ఉంటుంది. ప్రతి ఉద్యోగికి ఇది తప్పనిసరి అన్నారు. ప్రతి ఉద్యోగి హక్కులతో పాటు బాధ్యతలను కూడా తెలుసుకొని పని చేసినప్పుడే అధికారుల వద్ద గుర్తింపు తప్పకుండా ఉంటుందని పేర్కొ న్నారు. ఈ సందర్భంగా హుస్సేన్ సాహెబ్ దంపతులకు ఆమె శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. బంధువులు, ఐసీడీఎస్ అనుబంధ శాఖల సిబ్బంది ఈ ఆత్మీయ సమావేశంలో పాల్గొని విజయవంతం చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మిషన్ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూఉ జిల్లా శాఖ వర్కింగ్ చైర్‌పర్సన్ వైకుంతం రామకృష్ణయ్య, ఏసీడీపీఓ అనురాధ, డీసీపీఓ బి.సురేష్, పీఓఎన్ఐసీసీహెచ్ సుమత, నెల్లూరు అర్బన్, వింజమూరు సీడీపీఓలు అన్నపూర్ణ, పద్మజ, ఈవో సునీత, పీడీ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ శరణ్య, లక్ష్మీ, ఎలిజిబెత్ లక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**కోవూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** కోవూరు పట్టణ పరిధిలోని టెక్కే ప్రాంతంలో ముస్లిం సోదరులు సోమవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో కోవూరు ఉమ్మడి టీడీపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు దువా కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ రంజాన్ మాసంలో ఈ కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. అల్లా దయతో రానున్న ఎన్నికల్లో విజయం సాధిస్తారని ఈ సందర్భంగా పలువురు మత పెద్దలు ఆమెను దీవించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నేతలు మసూద్, సాధిక్‌తో పాటుజిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి, టీడీపీ నేతలు సన్నపురెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, ఇంతా మల్లారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు లేగుంటపాడు సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, వేమిరెడ్డి అర్జున్‌రెడ్డి, సీహెచ్ పెంచలయ్య, సీహెచ్ చిన్నయ్య, , వెంకటేశ్వర్లు, నాటకరాణి వెంకట్, జహంగీర్, మసూద్, సాధిక్ ఉయ్యూరు వేణు, బాలరవి, వెంకటేశ్వర్లు, ఇమామ్ బాషా, పి. మధుసూదన్‌రావు, శ్యామ్, హరి, ఎంపీటీసీ సభ్యులు నాగరాజుజనసేన పార్టీ కేర్ టేకర్ సీహెచ్ శ్రీనివాసులురెడ్డి , హరిరెడ్డి , ,జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి మున్వర్ బాషా, మండల పార్టీ అధ్యక్షులు అల్తాఫ్, బాబు, ఐటీ నాయకులు శివకృష్ణ, సుమన్, పెద్ద సంఖ్యలో నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## కేంద్రాలను తనిఖీ చేసిన ఎస్ఈ



**నెల్లూరు ఏప్రిల్ 1, ప్రభాతవార్త– వైద్యం :** నగరంలోని వెంగళరావు నగర్‌లోని మున్సిపల్ కార్పొరేషన్ నగరపాలక ప్రాథమిక పాఠశాల ల్లోని పలు పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ సరఫరా ఎలా జరుగుతుం దని విద్యుత్‌శాఖ జిల్లా పర్యవేక్షక ఇంజనీరు వి విజయన్ సోమ వారం పరిశీలించాడు. ఈ సంద ర్భంగా విజయన్ మాట్లాడుతూ ఆంధ్ర దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె సంతోషరావు ఆదేశాలతో జిల్లాలో ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాలలో ఉన్న సెక్షన్స్‌లోని సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు స్వయంగా వెళ్ళి కేంద్రాలను తనిఖీ చేయాల న్నారు. తనిఖీల తరువాత ఆ రిపోర్టును జిల్లా విద్యుత్ కార్యాలయానికి సమచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇండస్ట్రియల్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీరు ఐ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## గంగవరంలో ప్రచారం నిర్వహించిన సర్పంచ్ లక్ష్మీకుమారి



**కోవూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామ పంచాయతీలోని పలు ప్రాంతాల్లో సోమవారం సర్పంచ్ లక్ష్మీకుమారి, ఉపసర్పంచ్ మోషాలు పార్లమెంట్ విజయసాయిరెడ్డి, అసెంబ్లీ అభ్యర్థిగా ప్రసన్నకుమార్‌రెడ్డిలను గెలిపించాలని కోరుతూ విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కరోనా సమయంలో కనబడని నాయకులు ప్రస్తుతం ఎన్నికల ప్రచారంలో వస్తున్నారని , వారిని ప్రజలు నిలదీయాలన్నారు. అటువంటి కష్టకాలంలో కూడా కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి అన్ని గ్రామాలు తిరుగుతూ ప్రజలకు అవసరమైన కూరగాయలు, నిత్యావసరాలు పంపిణీ చేయడం జరిగిం దన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రానున్న ఎన్నికల్లో వీరిరువురిని గెలిపించాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మంద కృష్ణ మాదిగ జాతిని మోసం చేస్తున్నాడు



**నెల్లూరు టౌన్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** మంద కృష్ణ మాదిగ అడుగ ుడుగునా జాతిని మోసం చేస్తు న్నాడని మన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్య క్షుడు వల్లాల శ్రీనివాసులు ఆరోపిం చారు. నెల్లూరు నగరం జ్యోతి నగర్‌లో సోమ వారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నెల 30వ తేదీన మందకృష్ణ మాదిగ ఏర్పాటు చేసిన సభను మాదిగ సంఘాల జేఏసీ అడ్డుకుందని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఎలాంటి సంబంధం లేదన్నారు. మాదిగలు అడ్డుకున్నారంటే మందకృష్ణ మాదిగకు ఎక్కడ పరువుపోతుం దన్న సాకుతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై ఆరోపణ చేయడం తగదన్నారు. ఏప్రిల్ 7వ తేదీ గుంటూ రులో మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చిన సభను కూడా మాదిగ సంఘాలన్నీ ఒక తాటి మీదకు వచ్చి అడ్డుకో వడం జరుగుతుందని హెచ్చరించారు. నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదూరి రత్నం మాట్లాడుతూ కర్నూలు జిల్లా సింగనమలలో ఒక మాదిగకు సీటు కేటాయించడంపై మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు టిప్పర్ డ్రైవర్ అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారని ఆయన మాదిగలకు బహిరం గంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బెల్లంకొండ గోపి మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ తెలంగాణ నుంచి ఏపీలోకి వచ్చిన ప్రతి సారి చంద్రబాబునాయుడు ఆయనను అడ్డుకొని తెలం గాణలో వదిలారని నేడు ఏ విధంగా మద్దతు తెలుపు తారని ప్రశ్నించారు. మందకృష్ణ మాదిగ ప్యాకేజీ తీసుకొని టీడీపీ, బీజేపీ, జనసేనకు మద్దతు ప్రకటించారని తీవ్రస్థాయిలో ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మన ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కాకులూరి శ్రీనివాసు లు, మహిళా అధ్యక్షురాలు పల్లాల సునీత, యూత్ అధ్యక్షులు వన్నెం కుమార్, తాళ్లూరి పృద్వి, తాళ్లపాక ఏడుకొండలు, ముట్లూరు శ్రీనివాసులు, జిల్లా గౌరవ అధ్యక్షులు ముట్లూరు సుబ్రహ్మణ్యం, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆదూరు దామోదర్, తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు పోలేపల్లి రమణారావు, ఎమ్మార్పీఎస్ నేతలు ఇండ్ల సుధాకర్, గున్నా రవి, గుంటక శ్యామ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## దుత్తలూరులో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ ప్రచార కార్యక్రమం



**దుత్తలూరు,ఏప్రిల్1,ప్రభాతవార్త :** రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఉదయగిరి నియోజకవర్గ టిడిపి ,బిజెపి,జనసేన ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్,దుత్తలూరు మండల కన్వీనర్ పేలపూడి వెంకటరత్నం ఆదేశానుసారం బూత్ నెంబర్ 109 బూత్ ఇంచార్జి గాలేటి శ్రీనివాసులు ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారం టీ, సూపర్సి క్స్,శంఖారావం కార్యక్రమం నిర్వహించి ఇంటింటి ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో దుత్తలూరు యూనిట్ ఇన్‌చార్జి కాకర్ల మధుసూధన్‌రెడ్డి,మండల బీసీ సెల్ అధ్యక్షులు ఇరగలదిన్నె రమణయ్య, తుపాకులవెంకటరమణయ్య,కొండారెడ్డి,వెంకటయ్య,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యలు త్వరితగతిన పరిష్కారం



**సైదాపురం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** మండలంలోని రెవెన్యూశాఖకు సంబంధించి ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్నా త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకో వడం జరుగుతుందని తహశీల్దార్ టి.ప్రవీణ్ కుమార్ తెలిపారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వివిధ సమస్యల పై ప్రజల వద్ద నుంచి సోమవారం ఆయన అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల కు ఎటువంటి రెవెన్యూ సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని, వెంటనే సమ స్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రధానంగా భూ సమస్యలు, రహదారి సమస్యలు, తాగునీటి సమస్యలు ఏవైనా ఉంటే స్థానిక అధికారులను సంప్రదించాలని ఆయన కోరారు.

## ఓటు హక్కుపై అవగాహన

**ఉలవపాడు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉలవపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు స్వీప్ అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు శివ నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు ఎంవీవీ ప్రసాదరావు, పీవీ రమణయ్య, డిప్యూటీ తహశీల్దార్ వీరయ్యలు పాల్గొని ప్రసంగించారు. 18వ లోకసభ, ఏపీ అసెంబ్లీ నియోజకవర్గాలకు మే 13న 2024న ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా విద్యార్థులు వారి యొక్క తల్లిదండ్రులు ఓటు విలువను తెలుసుకొని ఆత్మవిశ్వాసంతో, నిజాయితీగా సౌకర్యవంతంగా, నీతివంతమైన పద్ధతిలో ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యవిలువలను కాపాడాలని అన్నారు. ఈ సందేశాన్ని విద్యార్థులు ఒక కార్డు ద్వారా వారి యొక్క తల్లిదండ్రులకు తెలియజేయాలని చెప్పారు. పోలింగ్ రోజున వ్యక్తిగత అవసరాలకు ప్రాధాన్యతను ఇవ్వక తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలియజేశారు. కులమత వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా భవిష్యత్తు తరాలకు మేలు చేసి ప్రణాళికలు తయారు చేయగలిగిన వారికి ఓటు వేసే విధంగా విద్యార్థులు వారి తల్లిదండ్రులకు తెలియజేయాలని చెప్పారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లో ఎవరికి ఓటు వేశామో వీవీపీఏటీ అనే పరికరం ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో పీరయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దగదర్తి విమానాశ్రయం మరోసారి తెస్తామనడం ప్రజల్ని మోసం చేయడమే



**కావలి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** వైసిపి ఎంపి అభ్యర్థి విజయ సాయిరెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావులు దగదర్తిలో విమాన ాశ్రయం మరోసారి తెస్తామనడం ప్రజల్ని మోసం చేయడమేనని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి మండిపడ్డారు. బీద మస్తాన్‌రావు నీతులు చెప్పడం కాదని ఆయన కంపెనీలలో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కావలి రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మల్లి మాట్లాడారు. బీద మస్తాన్‌రావు స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకుండా అస్సాం, బెంగుళూరు వంటి ప్రాంతాల నుంచి వ్యక్తులను తెచ్చుకుని పనులు చేయించుకుంటున్నారన్నారు.స్థానిక యువకులకు మాత్రం రొయ్య పొట్టు వలిచే ఉద్యోగాలు ఇస్తున్నారని, చదువుకున్న యువతకు ఆయన ఉద్యోగాలు ఇవ్వరని ధ్వజమెత్తారు. దగదర్తిలో ఆదివారం వైసిపి నాయకులు ఎన్నికల ప్రచారంలో దగదర్తి ప్రజల్నే కాకుండా బోగోలు, అల్లూరు, కొడవలూరు, చుట్టుపక్కల మండలాల ప్రజల్ని ఈ నేతలు మోసానికి గురి చేస్తున్నారన్నారు. ఆరు సంవత్సరాల క్రిందట చంద్రబాబునాయుడు దామవరం విమానాశ్రయానికి శంఖుస్థాపన చేశారన్నారు. 1800 ఎకరాలలో శంఖుస్థాపన చేసినా 670 ఎకరాలకు మాత్రమే డబ్బులు ఇచ్చారన్నారు. మిగతా 335,336 సర్వే నెంబర్లలో ఇంకా 700 ఎకరాలకు డబ్బులు ఇవ్వాల్సి వుందన్నారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబునాయుడు చేసిన శంఖుస్థాపనలు, ప్రారంభించినవి అన్ని రద్దు చేశారన్నారు. కందుకూరు నియోజకవర్గంలోని వీరేపల్లి నుంచి చాకిచర్ల వరకు సర్వే చేసి దామవరం విమానాశ్రయాన్ని రద్దు చేశారన్నారు. మరలా ఇప్పుడు మరోసారి మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. బీద మస్తాన్‌రావు కంపెనీలలో ఉద్యోగాలు ఇవ్వకుండా భూములు మాత్రం లాక్కున్నారన్నారు. అన్ని కూడా పేద వర్గాలకు చెందిన భూములన్నారు. ఎకరాకు 2 లక్షలు ఇచ్చి 200 ఎకరాలు బీదా గుంజుకున్నాడని దుయ్యబట్టారు. అదే విధంగా ఎస్.ఆర్.శంకరన్ ఇచ్చిన బాలకార్మిక పాఠశాల 13 ఎకరాలను కూడా ఫ్యాక్టరీలో కలుపుకుని బీద నీతులు వల్లించడం హాస్యాస్పదంగా వుందన్నారు. స్థానిక యువకులకు ఉద్యోగాలు ఇవ్వాలని జగనన్న చెబుతున్నప్పటికీ ఒక్కరికి కూడా ఇవ్వలేదన్నారు. ఇవ్వకపోగా స్థానిక యువకులు సారాయి కేసులు, ఇతర కేసులలో ఇరుక్కొని జైలు పాలవుతున్నారన్నారు. గిరిజనుల చేతి వృత్తి శిక్షణా కేంద్రం నిర్మించి ఆరు సంవత్సరాలవుతున్నా దాని గురించి పట్టించుకోలేదన్నారు. మరలా ఇప్పుడు ఉద్యోగాలు ఇచ్చి విమానాశ్రయం తెప్పిస్తామనడం ప్రజల్ని మోసగించడమేనన్నారు. ఈ సమావేశంలో జరుగుమల్లి విజయరత్నం, చౌటూరు వెంకట రత్నం, కంకణాల ఏడుకొండలు, జెడ్డా వాసు,తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ నేతల మోసపు మాటలు వినవద్దని తెలిపారు.

## ఉపాదిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లు,వాలంటీర్లు రాజీనామా



**ముత్తుకూరు,ఏప్రిల్1,ప్రభాతవార్త :** మండలంలోని ఉపాది హామీ పనిలో ఫీల్డ్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న పోలంరాజు గుంటకు చెందిన అలగల సుధీర్,తాళ్లపూడి పంచాయతీకి చెందిన అల్లంపాటి నాగరాజు రాజీనామా చేసినట్లు ఎంపిడివో లక్ష్మణ్‌కుమార్‌కు పత్రాలు అందజేశారు.వంటపాలెం పంచాయతీలో 10మంది వాలంటీర్ల స్వచ్చందంగా రాజీనామా చేసి సర్వేపల్లి ఎమ్మెల్యేగా కాకాణి గోవర్ధన్‌రెడ్డిని గెలిపించేందుకు స్వచ్ఛందంగా రాజీనామా చేస్తున్నారని ఉపాధిహామీ పథకం ఫీల్ట్ అసిస్టెంట్లు,వాలంటీర్లు తెలిపారు.

## వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన స్వర్ణ యుగం

**తోటపల్లి గూడూరు,ఏప్రిల్ 1,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైయస్‌జగన్మోహన్ రెడ్డి పాలన స్వర్ణ యుగమని తోటపల్లి గూడూరు మండలం కోడూరు మత్స్యకార్య నేతలు పేర్కొన్నారు.సోమంఆరం నిర్వ హిం చిన మీడియా సమావేశంలో పామంజిదర్గు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాలనలో రైతాంగం సుభిక్షంగా ఉన్నారని పండించిన ధాన్యం గిట్టుబాటు ధర లాభసాటిగా ఉండడంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.గతంలో తెలుగుదేశం పాలనకు కరపస్తుత పాలనకు ఎన్నికల ప్రణాళికలో గల తేడాను గమనించాలన్నారు.చెప్పిన వాగ్దానాలు నెరవేర్చిన ముఖ్యమంత్రిని తిరిగి గెలిపించుకోవాలని అదేవిధంగా అభివృద్ధి పథంలో నడిపించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణిగోవర్ధన్ రెడ్డిని పార్లమెంటుకు పోటీ చేస్తున్న డాక్టర్ గురుమూర్తిని అధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.28 రాష్ట్రాల ముఖ్యమంత్రులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన పై సంతృప్తి వ్యక్తం చేశారన్నారు.ఓటర్లు వాస్తవాలు తెలుసుకొని చేసిన అభివృద్ధి దృష్టిలో పెట్టుకొని శాసనసభకు పార్లమెంటుకు పంపాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మత్స్యకార యువకులు ప్రసన్న,నరేష్,రాము,చిన్న కంజి హరి తదితరులు పాల్గొన్నారు.

## రావిగుంటపల్లిలో గడప గడపకు యంఆర్‌పిఎస్

**రాపూరు,ఏప్రిల్1ప్రభాతవార్త :** మండలంలోని బోజ్జనపల్లి పంచాయితీ పరిధిలోని రావిగుంటపల్లి గ్రామంలో సోమవారం గడప గడపకు యంఆర్‌పిఎస్ కార్యక్రమాన్ని యంఆర్‌పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి గోవిందు రంగయ్య మాదిగ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాకటడుతూ మాదిగలను విస్మరించిన ఆధికార వైసిపికి బుద్ది చేప్పాల్సి న సమయం అసన్నమైందన్నారు. మండలంలో బలమైన సామాజిక వర్గంగా మాదిగలు వుంటే రాజకీయాలలో వారికి ప్రాధాన్యత కల్పించకుండా మాదిగ జాతిని అణచివేసే కుట్ర జరుగుతుందన్నారు.వైసిపిని ఓడిస్తేనే మాదిగలకు ఆత్మగౌరవం దక్కుతుందన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో పర్యటించి మాదిగ జాతిని ఏకం చేయడం జరుగుతుందనిగోవిందు రంగయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.వి.సుబ్బయ్య, ఎల్.అజయ్,పలువురు గ్రామ పెద్దలు,మాదిగ సోదరులు వున్నారు.

## టీడీపీకి ఇంతియాజ్ మద్ధతు



**నెల్లూరు ఏప్రిల్ 1, ప్రభాతవార్త–వైద్యం :** పవిత్ర రంజాన్ మాసం పురస్క రించుకుని తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇవ్వ డం తమకు చాలా సంతోషంగా ఉందని తెలుగుదేశం పార్టీ రాజ్యసభ సభ్యుడు, నెల్లూరు ఎంపీ అభ్యర్థి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, నగర ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణలు అన్నారు. సోమవారం నగరంలో ఇంతియాజ్ నివాసంలో ఇంతియాజ్ ఇఫ్తార్ విందుకి వేమిరెడ్డి, నారాయణ, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, అబ్దుల్‌అజీజ్‌లని ఆహ్వానించాడు. ఆ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పాల్గొనిన వారికి ఇంతియాజ్ అపూర్వ ఘన స్వాగతం పలికాడు. ఈ సందర్భంగా వేమిరెడ్డి, నారాయణ, శ్రీధర్‌రెడ్డి, అబ్దుల్‌అజీజ్‌లు ఈ మాసం ముస్లిం సోదరులందరికీ ఎంతో పవిత్రమైన మాసమన్నారు. రానున్న ఎన్నికల్లో మీ అందరి సహాయ సహకారాలు తమకు అందించాలని వారిని కోరారు. 2014 నుంచి 2019వరకు టీడీపీ హయాంలో అనేక సంక్షేమ పథకాలను అందించిన ఘనత చంద్రబాబుదన్నారు. బారాషాహిద్ దర్గా, నెక్లెస్ రోడ్డు, స్వర్ణాల చెరువులను అభివృద్ధి చేసింది టీడీపీయేనని వారు గుర్తుచేశారు. రూ.8కోట్లతో షాదీమంజిల్‌కి శ్రీకారం చుట్టి, ఎంతో అందంగా నిర్మించామన్నారు. ఇంతియాజ్ తండ్రి ఒక చిన్న దుకాణాన్ని పెట్టి, ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టాడన్నారు. అదే సేవా స్ఫూర్తిని తన కుమారులకి కూడా నేర్పించడం గొప్పతనమని కొనియాడారు. మదీనా వాచ్ అంటేనే ఒక బ్రాండ్ అన్నారు. ఇంతియాజ్ మాట్లాడుతూ ఇఫ్తార్‌కి పిలిచిన వెంటనే నా నివాసానికి రావడం చాలా ఆనందంగా ఉందన్నాడు.

